క్లుప్తంగా

అరటికి అపార నష్టం

కొత్తపేట: అకాల వర్షంతో కొత్తపేట సబ్ డివిజన్ పరిధిలోని 5 మండలాల్లో అరటి పంటకు అపార నష్టం వాటిల్లింది. ఈ నష్టంపై స్థానిక ఉద్యాన అధికారి జి.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉద్యాన శాఖ సిబ్బంది కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు, కపిలేశ్వరపురం మండలాల్లో క్షేత్రస్థాయిలో బుధవారం పర్యటించి పంట నష్టాలను పరిశీలించి, ప్రాథమిక అంచనాలను ఉన్నతాధికారులకు నివేదించారు. పై ఐదు మండలాల్లో సుమారు 1193 మంది రైతులకు చెందిన 2,216 ఎకరాల్లో అరటి పంట దెబ్బతినగా సుమారు రూ.2.21 కోట్ల నష్టం వాటిల్లింది. సుమారు 262 మంది రైతులకు చెందిన 222 ఎకరాల్లో కూరపాదులు దెబ్బతినగా సుమారు రూ.16 లక్షల నష్టం వాటిల్లింది. 40 మంది రైతులకు చెందిన 25 ఎకరాల్లో బొప్పాయి పంట నేలకొరగ్గా సుమారు 1.7 లక్షల నష్టం వాటిల్లింది. ఇంకా వివిధ పంటలకు నష్టం వాటిల్లగా సబ్ డివిజన్‌లో మొత్తం 1,504 మంది రైతులకు చెందిన 2,466 ఎకరాల్లో పంటలకు సుమారు రూ.2.40 కోట్ల నష్టం వాటిల్లింది.

ఎన్నికల బస్సు సర్వీసులకు పీఆర్టీయూ వినతి

సఖినేటిపల్లి: త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నిమిత్తం ఈ నెల 12, 13 తేదీల్లో విధులు నిర్వహించాల్సిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు తగిన బస్సు సర్వీసులు కల్పించాలని కోరుతూ మండల పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం ఒక వినత పత్రాన్ని రాజోలు ఆర్టీసీ డీఎం పి.భాస్కరరావుకు బుధవారం అందజేసింది. ఈ మేరకు వివరాలను సంఘ అధ్యక్షుడు పి.హేమ సుందర్‌రావు వివరించారు. ప్రధానంగా నియోజకవర్గ పరిధిలోని సఖినేటిపల్లి, మలికిపురం, రాజోలు, మామిడికుదురు మండలాల నుంచి విధులకు వెళ్లాల్సిన వారికి బస్ సౌకర్యం కల్పించాలని ప్రతినిధులు కోరారు. సంఘ నాయకులు కె.చంద్రశేఖర్, పి.బ్రహ్మాజీరావు, దీపాటి సురేష్ బాబు, డీవీఆర్ సుబ్రహ్మణ్యం, మట్టా శ్రీనివాస్, జి.దుర్గా ప్రసాద్, వై.పల్లంరాజు, రామకృష్ణ, సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి సంజీవయ్య


మోరిలో సంజీవయ్య వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న టాండన్ రాజు

సఖినేటిపల్లి: ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య బహుముఖ ప్రజ్ఞాశాలి అని మోరి మహిమ కోకోనట్ ప్రొడ్యూసర్స్ కంపెనీ ఛైర్మన్ ఓగూరి టాండన్ రాజు కొనియాడారు. బుధవారం మోరిలో సంజీవయ్య వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి టాండన్ రాజు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా విప్లవాత్మక సంస్కరణలకు నాంది పలికిన మహనీయుడని అన్నారు. వృద్ధాప్య పింఛన్లు, కార్మికులకు బోనస్‌లు, కాపు సామాజిక వర్గానికి రిజర్వేషన్లు కల్పించిడం, ఎస్సీ, బీసీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించడం వంటివి చేసిన సంజీవయ్య చిరస్మరణీయుడని పేర్కొన్నారు.

పురుగుమందు తాగి రైతు ఆత్మహత్య


ద్వారంపూడి బుచ్చిరెడ్డి (ఫైల్)

రావులపాలెం: పండించిన పంట ఈదురుగాలులకు పడిపోయి నష్టపోవడంతో ఒక రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటనపై రావులపాలెం పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. సీఐ ఎం.ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొమరాజులంకకు చెందిన ద్వారంపూడి బుచ్చిరెడ్డి (56) బుధవారం ఉదయం తాను సాగు చేస్తున్న అరటి తోట వద్దకు వెళ్లి పురుగుమందు తాగి కుటుంబ సభ్యులకు ఫోన్ చేశాడు. మంగళవారం ఈదురు గాలులతో అరటి తోట పడిపోవడంతో మనస్థాపానికి గురై పురుగుమందు తాగినట్టు తెలిపాడు. దీంతో కుటుంబ సభ్యులు సంఘటన ప్రాంతానికి చేరుకుని అతన్ని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

ఆలమూరు: మండలంలోని ఈదురు గాలుల వల్ల ట్రాన్స్‌కోకు తీవ్ర నష్టం వాటిల్లగా పలు గ్రామాల్లో 36 గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మండపేట మండలంలోని ఏడిదలో 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి ఆలమూరుకు వచ్చే హెచ్‌టీ విద్యుత్ లైన్ల వెంబడి స్తంభాలు నేలకొరిగాయి. మండలంలోని పలు గ్రామాల్లో దాదాపు 18 విద్యుత్ స్తంభాలు నేటమట్టమయ్యాయి. దీనిపై స్పందించిన కాకినాడ ట్రాన్స్‌కో ఎస్ఈ టీవీఎస్ఎన్ మూర్తి స్థానిక సబ్‌స్టేషన్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించి విద్యుత్ పునరుద్ధరణకు ఆదేశాలు జారీ చేశారు. రామచంద్రపురం డీఈ వై.విజయానంద్, మండపేట ఏడీఈ శ్రీధర్, జేఈ వై.లక్ష్మి సహకారంతో మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకూ హెచ్‌టీ లైన్‌కు మరమ్మతులు చేయించి సరఫరా పునరుద్ధరించారు. అనంతరం నేలకొరిగిన స్తంభాల స్థానే కొత్త స్తంభాలను వేశారు.

కూటమి కుట్రలు ఫ్యాన్ గాలిలో చిత్తు


విలస గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు

అయినవిల్లి: కూటమి కుట్రలు ఫ్యాన్ గాలిలో చిత్తుగా ఓడి పోవాల్సిందేనని, మరలా రాష్ట్ర సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డేనని పి.గన్నవరం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. బుధవారం అయినవిల్లి మండలంలోని తొత్తరమూడి, విలస గ్రామాల్లో విప్పర్తి వేణుగోపాలరావు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వేణుగోపాలరావుకు గ్రామాల్లో మహిళలు మంగళహారతులతో అఖండ స్వాగతం పలికారు. సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యేగా వేణుగోపాలరావు గెలుపు సాధించించాలని ఆశీర్వదించారు. వేణుగోపాలరావు మాట్లాడుతూ కూటమి నాయకులు చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ పేదలకు నేరుగా అందే సంక్షేమ పథకాల రెండు నెలలుగా సంక్రమంగా అందకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పుడే ఇలా చేస్తే తీరా వారు అధికారంలోకి వస్తే పేదలను ఎలా పట్టించుకుంటారని ప్రశ్నించారు. సీఎం జగన్‌తో సంక్షేమ పథకాలు తిరిగి అమలవుతాయన్నారు. మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరీదేవి, మందపాటి కిరణ్ కుమార్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ అయినవిల్లి మండల శాఖ అధ్యక్షుడు కుడుపూడి విద్యాసాగర్, ఎంపీపీ మట్టపర్తి నాగవిజయలక్ష్మి, జెడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు, తొత్తరమూడి-2 ఎంపీటీసీ రమణాతి వెంకటలక్ష్మి, విలస సర్పంచ్ కుసుమ లిల్లీ మంగేష్కర్, వైఎస్సార్ సీపీ నాయకులు మట్టపర్తి వెంకటరమణ, సరిపెల్ల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేశాం.. సంక్షేమాన్ని అందించాం

ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి


చెముడులంకలో ప్రచార రథంపై ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి

ఆలమూరు: రూ.కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాం.. రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ పథకాలు అందించాం. మహిళా సాధికారికతకు అనునిత్యం పాటుపడుతూ ఆడపడుచులు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు కృషి చేసాం. వైఎస్సార్ ఆరోగ్యశ్రీతో ప్రతి పేద గుండెకు అండగా ఉన్నాం. సీఎం వైఎస్ జగన్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం గత ఐదేళ్ల నుంచి జనరంజక పారదర్శకత పాలనను అందిస్తున్న వైఎస్సార్ సీపీకి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుకు వేయాలని కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆలమూరు మండలంలోని చెముడులంక, జొన్నాడ గ్రామాల్లో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్, సర్పంచ్ తమ్మన శ్రీనివాసు, సర్పంచ్ కట్టా శ్రీనివాసు, ఉప సర్పంచ్ నాంద్ర నాగమోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ద్వారంపూడి నాగేంద్ర సత్యనారాయణరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు తాడి మెహెర్ ఆదిత్యరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి బుధవారం సాయంకాలం నుంచి రాత్రి వరకూ సుడిగాలి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే అభ్యర్థి జగ్గిరెడ్డి, ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాద్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు నిర్వహించిన బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర పురోగతి

గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్రం పురోగతి చెందుతుందనే భావనతో చెముడులంక, బడుగువానిలంక, జొన్నాడలో సుమారు రూ.110 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టి సంక్షేమ పథకాలను అందించామని ఎమ్మెల్యే జగ్గిరెడ్డి వివరించారు. బడుగువానిలంకలో రైతుల సౌకర్యార్థం రూ.42 కోట్లతో గ్రోయన్ల నిర్మాణం చేపట్టడంతో పాటు డ్రైనేజీలను, సీసీ రోడ్లను నిర్మించామన్నారు. అలాగే చెముడులంకలో సుమారు రూ.68 కోట్లతో, జొన్నాడలో రూ.32 కోట్లతో ప్రధాన రహదారులు, డ్రైనేజీలను, ప్రభుత్వ భవనాలను నిర్మించామన్నారు.

ప్రజా సంక్షేమమే పరమావధిగా సుపరిపాలన

సఖినేటిపల్లి నుంచి మామిడికుదురు వరకు కారు ర్యాలీ


కారు ర్యాలీలో అభివాదం చేస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న రాపాక, గొల్లపల్లి

రాజోలు: ప్రజా సంక్షేమమే పరమావధిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన సాగించారని అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి రాపాక వరప్రసాదరావు, రాజోలు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. బుధవారం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో సఖినేటిపల్లి రేవు నుంచి మామిడికుదురు వరకు కారు ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి పార్టీ నాయకులు ఎంతో ఉత్సాహంగా కారు ర్యాలీలో పాల్గొన్నారు. రాపాక వరప్రసాదరావు, గొల్లపల్లి సూర్యారావులు ప్రజలకు అభివాదం చేస్తూ ఓట్లు అభ్యర్థించారు. జై రాపాక..జై గొల్లపల్లి అంటూ నినాదాలు చేశారు. సంక్షేమ రాజ్యాన్ని గెలిపిద్దామని ప్రతిజ్ఞ చేశారు. సుమారు 40 కిలోమీటర్ల మేర కారు ర్యాలీ జరిగింది. మలికిపురం సెంటర్, శివకోడు లాకు, ముసలమ్మ తల్లి ఆలయం సెంటర్, రాజోలు గాంధీ బొమ్మ సెంటర్, తాటిపాక సెంటర్ మీదుగా మామిడికుదురు చేరుకుంది. ఈ సందర్భంగా రాపాక మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి తలపెట్టిన సంక్షేమ యజ్ఞం ప్రజలకు అండగా నిలిచిందన్నారు.పార్టీ నాయకులు డీఎంఆర్ శేఖర్, జంపన బుజ్జిరాజు, సరెళ్ల విజయ్‌ప్రసాద్, కలగత కుమార్, మట్టా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురు: వైఎస్సార్ సీపీకి ప్రజలు నీరాజనం పలుకుతున్నారని అమలాపురం పార్లమెంటు అభ్యర్థి రాపాక వరప్రసాదరావు, రాజోలు ఎమ్మెల్యే అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు పేర్కొన్నారు. మామిడికుదురులో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. తాటిపాక కూడలి నుంచి నగరం మీదుగా ర్యాలీ మామిడికుదురు చేరుకుంది. ర్యాలీలో పార్టీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు కటకంశెట్టి ఆదిత్య, పార్టీ నాయకులు బొలిశెట్టి భగవాన్, కంచి పెంశ్రీరామ్, సూరిశెట్టి బాబి, నయినాల రామకృష్ణ, కొల్లాబత్తుల మున్న, నయినాల శివ, పినిశెట్టి నాగబాబు, నయినాల సీతామహాలక్ష్మి, వర్ధినేని రాము తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ క్యాడర్


మోరిపోడులో వైఎస్సార్ సీపీలో చేరిన వారితో అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు

సఖినేటిపల్లి: మండలంలోని మోరిపోడులో బుధవారం టీడీపీకి చెందిన అగ్నికుల క్షత్రియ క్యాడర్ అధిక సంఖ్యలో వైఎస్సార్ సీపీలో చేరారు. స్థానిక నాయకుడు గెడ్డం రమేష్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, మహిళలు ఎమ్మెల్యే అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు సమక్షమంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వీరందరికీ పార్టీ కండువాలను గొల్లపల్లి వేసి, సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అత్యధికంగా మహిళల ఖాతాల్లోకే వివిధ పథకాలకు సంబంధించిన ఆర్థిక సాయాన్ని డీబీటీ ద్వారా నేరుగా సీఎం జగన్ జమ చేశారని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థి గా రాపాక వరప్రసాదరావుకు ఫ్యాన్ గుర్తులపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. పార్టీ నాయకులు ముప్పర్తి త్రిమూర్తులు, ముప్పర్తి నాగభూషణం, పిప్పరరాజు, స్థానికులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకే ప్రజల మద్దతు


వానపల్లిలో న్యాయవాది హరిశ్చంద్రప్రసాద్‌కు పార్టీ కండువా వేస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

కొత్తపేట: ఈ ఐదేళ్లలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని జనం మళ్లీ కోరుకుంటున్నారని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండలంలోని వానపల్లికి చెందిన న్యాయవాది పల్లి హరిశ్చంద్రప్రసాద్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఆయనతో పాటు అడ్డకాలువ, రామమోహనరావుపేట ప్రాంతాలకు చెందిన 15 మంది మంగళవారం రాత్రి వైఎస్సార్ సీపీ అభ్యర్థి జగ్గిరెడ్డి సమక్షంలో ఆ పార్టీలో చేరారు. చేరిన వారందరికీ జగ్గిరెడ్డి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆ గ్రామానికి చెందిన నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

103 మంది హోమ్ ఓటింగ్

అంబాజీపేట: మండలంలో ఫారం 12డీ ద్వారా హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న ఓటర్ల ఇంటికి ఎన్నికల యంత్రాంగం వెళ్లి ఓట్లు వేయించుకున్నారని ఎంపీడీఓ వరలక్ష్మి బుధవారం రాత్రి తెలిపారు. 85 ఏళ్లు నిండిన వృద్ధులు, వికలాంగులు, అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమైన వారికి హోమ్ ఓటింగ్‌కు రెండు రోజులు అవకాశం ఇచ్చారన్నారు. రెండు రోజులు పాటు నిర్వహించిన హోమ్ ఓటింగ్‌లో వృద్ధులు, దివ్యాంగులు 120 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. మండలంలో 40 పోలింగ్ బూత్‌లో 85 ఏళ్లు పైబడిన వృద్ధులు, 40 శాతం పైబడి వైకల్యం ఉన్న దివ్యాంగులు మొత్తం 120 మంది హోమ్ ఓటింగ్‌కు అర్హులు కాగా 103 మంది ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకున్నారన్నారు. మిగిలిన 13 మందికి గురువారం వినియోగించుకోనున్నారన్నారు. పీఓ, ఏపీఓ, పోలీసు సిబ్బంది సహకారంతో హోమ్ ఓటింగ్ జరిగిందన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక


ఉండ్రాజవరపు వారిపేటలో వైఎస్సార్ సీపీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేస్తున్న ఎమ్మెల్సీ ఇజ్రాయిల్

పి.గన్నవరం: ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధించి, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండో సారి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టడం ఖాయమని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. మండలంలోని నాగుల్లంక శివారు ఉండ్రాజవరపు వారి పేటలో టీడీపీ నుంచి 50 కుటుంబాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బుధవారం ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ వైఎస్సార్ సీపీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఇజ్రాయిల్ మాట్లాడుతూ మాదిగ వర్గాల అభ్యున్నతికి జగన్ కృషి చేస్తున్నారని అన్నారు. మాదిగలకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించారన్నారు. వచ్చే ఎన్నికల్లో మాదిగలంతా ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు, ఎంపీ అభ్యర్థి రాపాక వర ప్రసాదరావులను గెలిపించాలని కోరారు.

మాదిగలంతా జగన్ బాట

మామిడికుదురు: సార్వత్రిక ఎన్నికల్లో మాదిగలంతా కలిసి వైఎస్సార్ సీపీకి మద్దతు ప్రకటించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ పిలుపునిచ్చారు. ఈదరాడలో ఎమ్మార్పీఎస్ నేత చేట్ల సత్యనారాయణ స్వగృహం వద్ద జరిగిన సమావేశంలో ఇజ్రాయిల్ మాట్లాడారు. ఒకే మాట, ఒకే బాట, మాదిగలంతా జగన్ బాట అని స్పష్టం చేశారు. తన ఉనికి కాపాడుకోవడం కోసం ఉద్యమం నడిపే వ్యక్తి కృష్ణమాదిగ అని ఎమ్మెల్సీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎమ్మార్పీఎస్‌ని కృష్ణమాదిగ ఎన్డీఏకు తాకట్టు పెట్టారని విరుచుకుపడ్డారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన నేత పవన్‌కల్యాణ్ బూటకపు హామీలతో ప్రజల్ని మభ్యపెడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో చేట్ల రామారావు, ఆకుమర్తి శ్రీను, సిర్రా వెంకటసత్యనారాయణ తదతరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక

అయినవిల్లి: మండలంలోని తొత్తరమూడిలోని పలువురు టీడీపీ నాయకులు సైకిల్‌ను వీడి వైఎస్సార్‌సీపీ నాయకుడు మందపాటి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి పి.గన్నవరం నియోజక వర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ టీడీపీలో విమడ లేక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలకు అకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరినట్లు తెలిపారు.

రైతులను ఆదుకునేది వైఎస్సార్ సీపీనే..

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి


కొమరాజులంకలో పడిపోయిన అరటితోటను పరిశీలించి రైతులతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి

రావులపాలెం/ఆత్రేయపురం: గతంలో హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో రైతులపై కాల్పులు చేయించి, వ్యవసాయం దండగ అని అన్న నాయకుడు చంద్రబాబు అని, రైతుల పంటలకు ఇన్సూరెన్స్ పెట్టి పంట నష్టపోతే అదే సంవత్సరంలో నష్టపరిహారం అందేలా చూసింది సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని కొత్తపేట నియోజకవర్గం వైఎస్సార్ సీపీ అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మంగళవారం సంభవించిన ఈదురుగాలులతో కూడిన వర్షం వలన రావులపాలెం మండలం కొమరాజులంక గ్రామాల్లో దెబ్బతిన్న అరటి పంటలను బుధవారం చిర్ల జగ్గిరెడ్డి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి నియోజకవర్గంలో పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా బాధ్యత తీసుకుంటానని, ఎన్నికల కోడ్ అమలులో ఉండడం వలన సంక్షేమ పథకాలు అందించడానికి ఆటంకాలు ఎదురవుతున్నాయని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే రైతులకు నష్టపరిహారం అందిస్తామని తెలిపారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండిస్తున్న పంటలు ప్రకృతి వైపరీత్యాలకు దెబ్బతినడం చాలా బాధాకరమని, రైతుల వెంటే వైఎస్సార్ సీపీ ఉందన్నారు. అలాగే ఆత్రేయపురం మండలంలో అంకంపాలెం, నార్కెడ్‌మిల్లి గ్రామాల్లో దెబ్బతిన్న అరటి పంటలను ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

వైఎస్సార్ సీపీ ఇంటింటా ప్రచారాలు


తూర్పుపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు ప్రసన్నకుమారి


పలివెల ఖండ్రిగలో ఇంటింటా ఓట్లు అభ్యర్థిస్తున్న ఎంపీపీ గంగాధరరావు

సఖినేటిపల్లి: వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటికీ జగన్ కోసం సిద్ధం కార్యక్రమంలో బూత్ స్థాయి కమిటీలు, పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాజోలు ఎమ్మెల్యే అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు, అమలాపురం ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావులకు ఫ్యాన్ గుర్తులపై చెరో ఓటు వేసి గెలిపించాలన్నారు. అంతర్వేదిపాలెం, ఉయ్యూరువారి మెరక, మోరిపోడులో పార్టీ నాయకులు, బూత్ స్థాయి కమిటీ సభ్యులు ప్రచారం చేశారు.

జగన్‌తోనే రాష్ట్ర ప్రజలకు చక్కని భవిష్యత్తు

మలికిపురం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర ప్రజలకు చక్కని భవిష్యత్తు ఉంటుందని మలికిపురం జెడ్పీటీసీ బల్ల ప్రసన్న కుమారి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తూర్పుపాలెంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీటీసీ బళ్ళ ప్రసన్న కుమారి స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఇప్పటివరకూ అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయంటే అది సీఎం జగన్ చలవేనని అన్నారు. కార్యక్రమంలో మలికిపురం మండల పార్టీ ప్రెసిడెంట్ అడబాల బ్రహ్మాజీ, ఎంపీటీసీ ఒగ్గు సుబ్బారావు, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆనందం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మాదిగల విస్తృత ప్రచారం

ఆలమూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో వైఎస్సార్ సీపీ మండల స్థాయి నేతలు బుధవారం వివిధ గ్రామాల్లో పర్యటించి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ విస్తృత ప్రచారం చేశారు.

వైఎస్సార్ సీపీని ఆదరించాలి

అంబాజీపేట: సంక్షేమ పాలన అందిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆదరించి విజయఢంకా మోగించాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు విత్తనాల ఇంద్రశేఖర్‌లు అన్నారు. అంబాజీపేట మండలంలో పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని బుధవారం నిర్వహించారు.

జగన్, జగ్గిరెడ్డికి మళ్లీ పట్టం కట్టండి

కొత్తపేట: పేద, మధ్య తరగతి కుటుంబాల సంక్షేమ ప్రదాత, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, అందరికీ అందుబాటులో ఉంటూ, ఆపదలో ఉన్న వారిని అన్ని విధాలా ఆదుకుంటున్న జనబాంధవుడు, ఎమ్మెల్యే, చిర్ల జగ్గిరెడ్డికి మళ్లీ పట్టం కట్టాలని ఎంపీపీ మార్గన గంగాధరరావు ప్రజలను కోరారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి జగ్గిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం చేసి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. దానిలో భాగంగా బుధవారం ఎంపీపీ మార్గన ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పలివెల ఖండ్రిగ, పలివెల గ్రామాల్లో ఇంటింటా పర్యటించి గడచిన ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, మళ్లీ అధికారం చేపట్టి భవిష్యత్‌లో అమలు చేయనున్న పథకాల కరపత్రాలను పంచారు.

ఆలయ భూముల కౌలు హక్కు బహిరంగవేలంపాటల ప్రకటన

డా॥ బి. ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా నందు ఈ క్రింది గ్రామములో గల దేవదాయశాఖ సంస్థల యొక్క పూర్తి హక్కుభుక్తమైన భూములందు సేద్యపు కౌలు హక్కులు గూర్చి 3 సం.లకు అనగా 2024-25 నుండి 2026-27 వరకు మాత్రం శ్రీ తనిఖీదారు, దేవదాయశాఖ, రాజమహేంద్రవరం వారి సమక్షమున ఆలయముల యొక్క కార్యనిర్వహణాధికారి వార్లచే బహిరంగవేలంపాటలు నిర్వహించబడును. ఆసక్తిగలవారు పాటలో పాల్గొనుటకు వీలుగా ఈ ప్రకటన జారీచేయడమైనది.

బహిరంగ వేలంపాటల వివరములు

వ. నెం.	సంస్థ పేరు చిరునామా	భూమి తాలూకు వివరం: గ్రామ	ఆర్.ఎస్.నెం.	విస్తీర్ణం	తేదీ/సమయం	పాట జరుగు ప్రదేశము
1.	శ్రీ మల్లేశ్వర స్వామివారి దేవస్థానం నరేంద్రపురం	నరేంద్రపురం	378/1 381/5 వగైరాలు	5-85 మెరక 3 ప్రతులు	21-05-2004 ఉ॥ 11 గం॥లకు	దేవస్థానం వద్ద
2	శ్రీ వీరేశ్వరస్వామివారి దేవస్థానం కుందాలపల్లి	కుందాలపల్లి	35	1-53 1 ప్రతి	21-05-2024 మ॥ 12 గం॥లకు	దేవస్థానం వద్ద
3.	శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం, కొత్తపేట	కొత్తపేట	196/2, 375 301	6-96 మెరక వగైరాలు	23-5-2024 ఉ॥ 11 గం॥లకు 4 ప్రతులు	కార్తీషను సత్రం వద్ద
4.	శ్రీ కార్తీషను సత్రం కొత్తపేట కొత్తపేట	కొత్తపేట	407	0-12 ఖాళీ స్థలం	23-5-2004 మ. 3 గం॥లకు	కార్తీషను సత్రం వద్ద
5	శ్రీమహాదేవస్వామివారి దేవస్థానం బిళ్ళకుర్రు	బిళ్ళకుర్రు	272, 273 వగైరాలు	8-99 మెరక /పల్లం 4 ప్రతులు	28-5-2024 ఉ॥ 11 గం॥లకు	దేవస్థానం వద్ద
6	శ్రీ మదనగోపాల స్వామివారి దేవస్థానం - బిళ్ళకుర్రు	బిళ్ళకుర్రు	251, 212 వగైరాలు	6-80 పల్లం 3 ప్రతులు	28-5-2024 మ॥ 12 గం॥లకు	దేవస్థానం వద్ద
7.	శ్రీ దేవకీనందన ఆశ్రమం బిళ్ళకుర్రు	బిళ్ళకుర్రు	240/2, 455/1 వగైరాలు	5-78 మెరక 8 ప్రతులు	28-5-2024 మ॥ 3 గం॥లకు	దేవస్థానం వద్ద

షరా : పూర్తి వివరములు ఆయా గ్రామ రెవిన్యూ కార్యాలయ ఆఫీసు నోటీసు బోర్డులనందు ప్రకటన కొరకు ఉంచిన కరపత్రముల ద్వారా తెలుసుకొనవలసిందిగా తెలియజేయడమైనది.

కొత్తపేట
ది. 6-5-2024

కార్యనిర్వహణాధికారి
గ్రూపు టెంపుల్స్, కొత్తపేట